తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నారాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

14 మే 2025

సంపుటి : 2


సంచిక : 305

పేజీలు : 12

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత
- ధాన్యం కేంద్రాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం
- రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్,మే13(**తరంగాలు**)

ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించాలని.. రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో



# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి



### గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు

### లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు

హైదరాబాద్,మే13(**తరంగాలు**)

ల ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ

- మిగతా 2లో పేజిలో

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు నష్టం

2లో

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట



సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ మంజూరు

## ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

- ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దాలన్న లక్ష్యం
- ఉన్నతాధికారులతో సమీక్షలో లోకేశ్ వెల్లడి



అమరావతి,మే13(**తరంగాలు**)

రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేశ్ సమీక్షించారు. వేగవంతంగా యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

- మిగతా 2లో పేజిలో

## ఎపి చీఫ్ జస్టిస్‌తో సిఎం చంద్రబాబు భేటీ

మర్యాదపూర్వక భేటీయేనన్న సిఎంవో



2లో

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే



- అది మన సంప్రదాయం.. విధానం కూడా
- వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని



చండీఘడ్,మే13(తరంగాలు)

ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు.

మిగతా 2లో

## పదవీవరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా

- ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్
- తదుపరి ఎలాంటి పదవులు చేపట్టబోనన్న ఖన్నా
- నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము



2లో

## ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్

11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి



# ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజి (తరువాయి)

ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మే నెలాఖరుకు మన మిత్రా ద్వారా 400 సేవలు అందుబాటు-లో ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌లు, జీవోలు సింగిల్ ఫ్లాట్ ఫాం మీదకు తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు 91 ఐటీ-, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టు-బడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయన్నారు. వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటు- చేసేలా సంబంధిత పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలన్నారు. ఐటీ-, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

.

# ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

ఇస్లమాబాద్,మే13పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి



వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు



రైతులను గాలికి వదిలేసి.. అందాల పోటీ-లు నిర్వహిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు

గన్నీ బ్యాగులనుసమకూర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమంటూ ధ్వజమెత్తన్నారు. గత అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో తరుగు తీమయని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు పది కిలోలు తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి 3-4 రోజులు, మిల్లుల దగ్గర అన్‌లోడ్ చేయడానికి మరిన్ని రోజులు ఆలస్యం జరుగుతందని.. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేనద వ్యక్తం చేశారు.

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

(మొదటి పేజి (తరువాయి)



యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు.


ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది.ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు.

## ఎపి చీఫ్ జస్టిస్‌తో సిఎం చంద్రబాబు భేటీ



అమరావతి,మే13 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. మంగళవారం విజయవాడలోని చీఫ్ జస్టిస్ నివాసంలో ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ-అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లు- తెలుస్తోంది. ముఖ్యంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతోపాటు- ఇటీవల రాజధాని అమరావతిలో నిర్మాణాలకు సంబంధించి.. అందులో హైకోర్టు నిర్మాణ సముదాయం, జడ్జిల క్వార్టర్స్ నిర్మాణంతోపాటు- చీఫ్ జస్టిస్ నివాసానికి సంబంధించిన డిజైన్లను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాకూర్‌కు సీఎం చంద్రబాబు వివరించారని సమాచారం. అయితే ఈ భేటీ-లో చర్చించిన అంశాలను ఉన్నతాధికారులు ఎవరూ ధృవీకరించ లేదు. అయితే ఇది మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. మరోవైపు హైకోర్టుకు సైతం మే 12వ తేదీ నుంచి వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. దాదాపు నెల రోజులపాటు- సెలవులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి హైకోర్టుతోపాటు- అసెంబ్లీ, వివిధ భవనాల నిర్మాణాలకు -టె-ండర్లు పిలిచారు. ఆ -టె-ండర్లు సైతం ఇప్పటికే ఫైనల్ అయ్యాయి. మరోవైపు ఆ భవన నిర్మాణాల ఆకృతులకు సంబంధించిన -టె-ండర్లూ పూర్తయ్యాయి. వీటన్నింటిని పరిశీలించి సలహాలు సూచనలు తీసుకునేందుకే హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను సీఎం చంద్రబాబు కలిసి ఉంటారనే ఒక చర్చ ప్రధానంగా నడుస్తోంది.

## పదవీవిరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా




న్యూఢిల్లీ,మే13 భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది.

భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో దిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. దీంతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

విజయవాడ,మే13 మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట దక్కింది. టీడీపీ కార్యకర్త సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టయిన అతడికి ఎస్సీ, ఎస్టీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో 90 రోజులకు పైగా జైల్లో ఉన్న వంశీ.. ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

ఇటీ-వల ఇరు వర్గాల తరపు న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు నేడు డిఫెన్స్ వాదనలతో ఏకీభవిస్తూ వంశీకి బెయిల్ మంజూరు చేసింది. 2023లో గన్నవరం టీ-డీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసును నీరు కార్చేందుకు వైసీపీ నేత వల్లభనేని వంశీ పన్నిన పథకం తిరిగి ఆయన మెడకే చిక్కుకుంది. టీ-డీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదు వాపస్ తీసుకునేలా తన సోదరుడు ముదునూరి సత్యవర్ధన్‌ను బెదిరించి, భయపెట్టారని... కిడ్నాప్ కూడా చేశారని కిరణ్ అనే యువకుడు పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వల్లభనేని వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొని హైదరాబాద్‌లో అతడిని అరెస్ట్ చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసును నీరుగార్చే ఉద్దేశంతోనే వల్లభనేని వంశీ, అతడి అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేయడంతోపా టు- దాడి చేశారని పోలీసు దర్యాప్తులో తేలింది. తనకు అనారోగ్యంగా ఉందని రెండు సార్లు బెయిల్ మంజూరు కోరుతూ ఎస్సీ ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, రెండు పిటిషన్లు తిరస్కరించిన న్యాయస్థానం మూడోసారి బెయిల్ పిటిషన్‌ను అంగీకరించింది.

తనకు అనారో గ్యంగా ఉందని, ఊపిరి తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందిగా ఉందని కోర్టుకు వల్లభనేని వంశీ వివరించడంతో డిఫెన్స్ వాదనలను ఏకీభవిస్తూ బెయిల్ మంజూరు చేసింది.

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,మే13భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం దూసుకెళ్లిన భారత్ సూచీలు.. మంగళవారం భారీ నష్టాలు చవిచూశాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం.

ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌స

ీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు- క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ- స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీ-సీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీ-సీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

# కన్నుల పండువగా అమ్మవారి ఊరేగింపు

జఫర్గడ్ ప్రతినిధి,మే 13, (తరంగాలు): ఆర్యవైశ్యుల కుల దైవం వాసవిమాతఅమ్మవారి ఊరేగింపు కార్యక్రమంను మండల కేంద్రంలో అత్యంత భక్తి శ్రద్ధల మధ్య పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు నిర్వహించారు.స్థానిక ఆర్యవైశ్య సంఘం హాలులో ప్రతిష్ఠించబడిన వాసవిమాత అమ్మవారికి గత ఐదు రోజుల నుండి ఆర్యవైశ్య మహిళలు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు.చివరి రోజున ప్రభాత సమయంలో అమ్మవారికి చక్రస్నానం కార్యక్రమం అనంతరం మహిళలు అమ్మవారిని తమ ఇంటి ఆడబిడ్డగా భావిస్తూ..అమ్మవారికి పట్టుచీర కట్టించి బియ్యం,పసుపు కుంకుమ, ఫలములతో ఓడిబియ్యం పోయడం జరిగింది.అనంతరం ప్రత్యేకంగా పూలతో అలంకరించబడిన వాహనంలో అమ్మవారి విగ్రహంను ప్రతిష్ఠించి మంగళ వాయిద్యాల నడుమ భజనలు చేస్తూ,భక్తి పాటలు పాడుతూఊరేగింపు కార్యక్రమమును పుర వీధుల గుండా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రమోద్ కుమార్ ,బిక్షపతి,మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు అంచూరి యుగందర్ ,దాంశెట్టి సోమన్న,ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ ,గందె మురళి, రేవూరి రమేష్ మణికాంత్ ,దొడ్డ శ్రీనివాస్ ,నాగరాజు,హరిశంకర్ , దొడ్డ రమేష్ ,నాగార్జున, సుధీర్ సంతోష్ ,ప్రశాంత్ ,వేణు,పూర్ణచందర్ ,మణికాంత్ ,అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య, బజ్జూరి అనూష ,గీత,స్వాతి,మాధవి, అంబిక స్రవంతి . అంకిత .పెద్దఎత్తున మహిళలు, యువకులు పాల్గొనడం జరిగింది.







# ఖబర్దార్ రాజయ్య కడియంను విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకో

తరంగాలు /రఘునాథపల్లి :స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై విమర్శలు చేసే ముందు రాజయ్య నోరు అదుపులో పెట్టుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి లు హెచ్చరించారు.మంగళవారం మండలంలోని కన్నాయపల్లి గ్రామాన్ని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న కన్నయపల్లి గ్రామానికి రాజయ్య వచ్చి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లను అయోమయానికి గురి చేసే విధంగా మాట్లాడటం సరియైన విధానం కాదన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి కన్నయపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతుంటే ఓర్వలేని రాజయ్య అవా కులు చివాకులు పేల్చడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అభివృద్ధి అంటే ఏంటో మహిళలను అడుగుతే ఇందిరమ్మ ఇల్లు ఎంత వరకు వచ్చాయని తెలుస్తుంది, కడియం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక మీ నాయకులను వెంట వేసుకొని తిరగడం సిగ్గుచేటన్నారు.గత పదిహేను సంవత్సరాలలో నువ్వు చేసిన అభివృద్ధి ఏందో చూపెట్టాలని, లేదంటే కడియం శ్రీహరిని మాటి మాటికి గణపురం బొడ్రాయి వద్దకు రమ్మని అంటున్నావు కదా, కడియం శ్రీహరితో అవసరం లేదు నీకు దమ్ముంటే ఇదే కన్నాయ పల్లికి బొడ్రాయి దగ్గరికి రా చర్చల పెడదాం అంటూ వారు రాజయ్య కు సవాల్ విసిరారు.నీ లెక్క కమి షన్లు తీసుకుని వ్యక్తులు ఇక్కడ ఎవరూ లేరన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 800 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుంటే కళ్ళు ఉండి కబోదిలా మాట్లాడుతున్న రాజయ్య ఇకనైనా నీ నోరు అదుపులో పెట్టుకో, లేకుంటే ఊర్లో ఎక్కడ కూడా నిన్ను తిరగనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, నామల బుచ్చయ్య, లోనే శ్రవణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, ఉపేందర్,మాజీ ఎంపీటీసీ రచ్చసోమ నాథ్,మధుమోహన్ కొలిపాక మల్లేష్,సురేష్,శివ ప్రసాద్,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు

**గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు నూతన కమిటీలు**

**మాజీ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పోట్ల ,నాగేశ్వర్ రావు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఅబ్జర్వర్ కుచన రవళి రెడ్డి,**

**కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ముఖ్య సమావేశం ఏర్పాటు...**

కేసముద్రం, మే 13,(తరంగాలు) కేసముద్రం మండల కేంద్రంలో లక్ష్మీ సాయి గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం సన్నహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పోట్ల నాగేశ్వర్ రావు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అబ్జర్వర్ కూచన రవళి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పోట్ల నాగేశ్వర్ రావు,రవళి రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని,అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయ అన్నారు.నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుందని ,క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మనం ఒదరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి మెంబర్ దస్రు నాయక్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పోలేపాక నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్, యాదగిరి ,చిలువేరు సమ్మయ్య గౌడ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్,ఎస్టీ సెల్ మండల వెంకన్న,మిట్టగడుపుల యాకూబ్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్, కనుకుల రాంబాబు, కార్యకర్తలు,మండల నాయకు ఓలు,జిల్లా నాయకులు ,గ్రామ కమిటీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారి సమ్రీన్ గుండె చికిత్సకు ఐదు లక్షల ఎల్.ఓ.సి.మంజూరు చేయించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లిమే 13 తరంగాలు ప్రతినిధి.రంగారెడ్డి జిల్లాకల్వకుర్తి నియోజకవర్గం,తలకొండపల్లి మండలం,అంతారం గ్రామానికి చెందిన ఎండి ఆరిఫ్ కూతురు సమ్రీన్ బేగం గుండె చికిత్స కోసం నిమ్స్ హాస్పిటల్ లో 20 లక్షల అవుతుందని మండల కాంగ్రెస్.పార్టీనా యకులకు తెలపడంతోవారుస్థానికశాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్సకోసంఎల్.ఓ.సి.కావా లనివిన్నవించుకోవడం జరిగింది.వెంబడే స్పందించిన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎల్.ఓ.సి. మంజూరి కోసం లెటర్ ఇవ్వడం జరిగింది.వారి సహకారంతోఈరోజుమంజూరైనఐదులక్షలఎల్.ఓ.సి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి.ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి తో కలిసి సమ్రీన్ బేగం తండ్రి ఆరిఫ్ కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూలపల్లి మాజీ సర్పంచ్ వి.జైపాల్ రెడ్డి, చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ డి యాదయ్య, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ ఎం. ఏ. అజీజ్, అంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం మహేష్, ఆసిఫ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు



# భగత్ సింగ్ తండాఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఉప్పల వెంకటేష్ 25000 ఆర్థిక సహాయం

కల్వకుర్తి.మే 13. తరంగాలు ప్రతినిధి కల్వకుర్తి నియోజ కవ ర్గం, కల్వకుర్తి మున్సిపల్ పట్ట ణా నికి చెందిన భగత్ సింగ్. తండా లోనినూతన దేవాలయం లోని విగ్రహ ప్రతిష్ఠ మహోత్స వానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఽ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 25,000 రూపాయల ఆర్థిక సహకారం అందించడం జరిగింది.ఈనెల 16,17,18 ,19తేదీల లోజరిగే బ్రహ్మోత్సవాలకు కూడా రావలసిందిగా ఉప్పల వెంకటేష్ కి ఆహ్వానం అందించిన భగత్ సింగ్ తండా ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం %ఽ% తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధమోని రమేష్ గౌడ్ ,భగత్ సింగ్ తండా నాయకులు రాజు నాయక్, బాలు నాయక్, హర్యా నాయక్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, బోడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# 20 తేదీన దేశవ్యాప్త సమ్మెను పాల్గొని కార్మికులందరూ విజయవంతం చేయాలి..

**ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న పిలుపునిచ్చారు**



కేసముద్రం, మే 13, ( తరం గాలు) కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం అదేవిధంగా కేసముద్రం మున్సిపాలిటీ లోని కేసముద్రం విలేజ్ లలో ఐకెపి సెంటర్లలో పనిచేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి ఏఐసిటి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె ను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయనపిలు పునిచ్చారు.కార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న పాలకులపై సమరశీల పోరాటాలు చేయాలని ఆయన అన్నారు.అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయకపోవడం,అసంఘటిత రంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయకపోడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఆయన కోరారు.ఈనాటి కార్యక్రమంలో పాల్గొన్న వారుబీ పలుస సంపత్,కంకల శ్రీనివాస్,అంకిరెడ్డి వీరన్న,కుండే బీరయ్య,నూకల వెంకన్న, బిజీగా హేమలత ,డోనీకానీ రాజు,కొమ్ము అనిల్,ఎన్ రాజు, యాదగిరి,కొమ్ము నగేష్,యాకయ్య,సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు డి.ఎస్.పి పార్ధసారథి. సి.ఐ. రాఘవులు



Press Note No. 74 Date: 12.05.2025

DSP, SURYAPET SUB-DIVISION AND INSPECTOR, SURYAPET TOWN P.S. IN ACB NET


On 12.05.2025 Sri K. Partha sarathi, DSP Suryapet Sub Division and Sri P. Veera Ragahvaulu, Inspector of Police, Suryapet Town P.S were arrested by ACB, Nalgonda Unit as they demanded initially **Rs 25 Lakhs** as bribe from the complainant and later on the request of the complainant reduced it to **Rs 16 lakhs** for showing official favour i.e. "to issue notice and to avoid arrest of the complainant in Cr.No 166/2025 of Suryapet II Town Police Station, and to allow the complainant to run his scanning centre smoothly". The Accused Officers thereby performed their public duty improperly and dishonestly.

Sri K. Parthasarathi, DSP, Suryapet Sub- Division and Sri P. Veera Ragahvaulu, Inspector of Police, Suryapet Town P.S. are being produced before the Hon'ble II Addl. Judge for SPE and ACB cases, Court at Nampally, Hyderabad. The Case is under investigation.

CALL PHONE NUMBER 1064 (TOLL FREE NUMBER)

In case of demand of bribe by any public servant, the public are requested to contact Toll Free Number of A.C.B, i.e. 1064 for taking action as per law. ACB, Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), X/formerly Twitter(@TelanganaACB). The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
T.G., Hyderabad



మే 13. తరంగాలు ప్రతినిధి సూర్యాపేట జిల్లా డి.ఎస్.పి. పార్ధసారథి. సీఐ. రాఘవులు. స్కానింగ్ సెంటర్ నడుపుతున్న ఫిర్యాదు దారుడుని అరెస్టు చేయకుండా కేసు చేయకుండా ఉండాలంటే 25 లక్షల రూపాయలు తమకు ఇవ్వాలని పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన సూర్యాపేట డి.ఎస్.పి పార్ధసారథి. సీఐ రాఘవులు. 25 లక్షలు ఇవ్వాలని, లేదంటే స్కానింగ్ సెంటర్ సక్రమంగా నడవదంటూ బెదిరింపులకు దిగారని చేసేది ఏమీ లేక ఏ.సీ.బీ. నీ ఆశ్రయించిన బాధితుడు.చివరికి 25 లక్షలు ఇవ్వలేనని16లక్షలుకుదుర్చు కున్నాడు. ఇందుకు ఒప్పుకొని డీల్ కుదుర్చుకున్న సూర్యాపేట పట్టణ సిఐ రాఘవు లు,డి.ఎస్.పి పార్ధసారథి.డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ ని ఆశ్రయించిన వ్యక్తి.సూ ర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో రెండున్నర గంటలుగా విచారణ చేసిన ఏసీబీ అధికారులు. ఇద్దరు అధికారులను ఎసిబి న్యాయమూర్తి నాంపల్లి హైదరాబాద్ లోని కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతుందని కేసు విచారణలో ఉంటుందని మీడియా మిత్రులకు తెలియజేశారు.

# యువత మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలి

### ప్రభుత్వ విప్ డా. జాటోత్ రామచంద్ర నాయక్



నర్సింహుల పేట మే 13 తరంగాలు మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్య త్తుకు తీవ్రమైన ప్రమాదం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ హెచ్చరించారు. యు వత తమ జీవితం మెరుగ్గా నిర్మించుకోవాలంటే డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని లక్ష్మీనరసిం హపురం గ్రామంలో, ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లాలో మాదకద్రవ్యాలు మరియు గుట్కా వ్యతిరేక ప్రచార కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాద్ కేకన్‌లతో కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ల ద్వారా ప్రజల్లో మత్తు పదార్థాల ముప్పు పట్ల జాగ్రత్తలు తీసుకునే సందేశాన్ని ప్రదర్శించనున్నారు.
డాక్టర్ పరికిపండ్ల అశోక్ నేతృత్వంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం యువతను చైతన్యవంతం చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మే 13 (తరంగాలు) నర్సంపేట పట్టణంలోని 4వ వార్డు సర్వాపురం ఇందిరమ్మ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణం ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు విషయాలు ప్రజలని అడిగి తెలుసుకుని ఆ ప్రాంతప్రజలసమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి . వర్షాకాలంలోపు రోడ్ల నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చి చేతి పంపు బోరింగును తక్షణమే రిపేర్ చేయించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏ.ఈరాజేష్. కుమార్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ లవుడ్యాను సిబిఐ అన్యాయంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం

### గిరిజన సంక్షేమ సంఘం యువజన నాయకులు వాంకుడొత్ తరుణ్ నాయక్



కేసముద్రం, మే 13, ( తరంగాలు)జీవన్ లాల్ పనిచేసినటువంటి ఆఫీసులలో విచారిస్తే ఆయన యొక్క పని విధానం ఒక డైనమిక్ ఆఫీసర్ అని ప్రతి ఒక్కరు మెచ్చుకుంటారు అటువంటి డైనమిక్ ఆఫీసర్ లేనిపోని కేసులో ఇరికించటం బాధాకరం.అనేక గిరిజన ప్రాంతాల్లో తన సొంత డబ్బులతో అభివృద్ధి చేసిన వ్యక్తి.యువతకు విద్యారంగంలో మరియు క్రీడరంగంలో గాని ఆదర్శంగా ఉంటూ ఆర్థిక సాయం చేసి తోడుగా ఉన్న నేత జీవన్ లాల్,సుప్రీంకోర్టు ఈ మధ్యనే రిజర్వేషన్ల పై ఇచ్చిన రూలింగ్ ని చూస్తే ఎస్సీ ఎస్టీ వర్గాలు బాగుపడ టం గానీ ఉన్నత స్థానాలు పొందడం గానీ వారికి నచ్చటం లేదని క్లియర్ గా తెలుస్తుంది. అందులో భాగంగానే సిబిఐ జీవన్ లాల్ పై కేసు నమోదు చేశారు అనే అనుమానం ఈరోజు బంజారా సామాజిక వర్గానికి అనిపిస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ మధ్య ఇరిగేషన్ శాఖలో ఉన్నతమైన పోస్టులో ఉన్నటువంటి హరిరామ్ ఈ ఎన్ సి గారిని కూడా కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అతనిపై ఏసీబీ దాడి చేసి అరెస్టు చేయడం అన్యాయం, కాలేశ్వ రం ప్రాజెక్టులో డైరెక్టర్గా పని చేసినటువంటి అధికారులను కాకుండా హరి రామ్ గారిని అరెస్టు చేయటం ఎంతవరకు సమంజసమో ఏసీబీ అధికారులు కానీ ప్రభుత్వం గానీ ఆలోచించాలి. అంతకుముందు కేరళ రాష్ట్రంలోపనిచేస్తున్నటువంటి లక్ష్మణ్ నాయక్ ఐజి గారిపై కూడా లేని పోని ఆరోపణలు చేస్తూ ఆయనపై కూడా కేసులు నమోదు చేయడాన్ని సమాజం లోని ప్రతి ఒక్కరూ గమనిస్తూనే ఉన్నారు.
వీరితోపాటు ప్రతి ఆఫీసులో ప్రతి రాష్ట్రంలో మన సామాజిక వర్గానికి చెందిన అధికారులపై లేనిపోని కేసులు పెట్టుకుంటూ ఆరోపణలు చేస్తూ అన్యాయానికి గురిచేస్తూన్న విషయం ప్రతి ఒక్కరం గమనిస్తు ఉన్నాం. మన అధికారులపై ఈ విధంగా లేనిపోని ఆరోపణలు చేస్తూ అన్యాయానికి గురిచేసి వారిని అరెస్టు చేయడాన్ని మనం ఎన్ని రోజులు చూస్తూ ఊరుకుందాం.జాతి మేధావుల్లారా ఉద్యమ నాయకులారా మేల్కొనండి
జాతిని ఏకం చేయండి మనందరం ఏకమై, మనపై జరుగుతున్న దాడిని, మనకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొందాం.

# కేసముద్రం ఎం ఎల్ ఎస్ పాయింట్ లోని సివిల్ సప్లై కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ కు వినతి

### సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్

కేసముద్రం, మే 13, ( తరంగాలు)మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో గల సివిల్ సప్లై కార్మికుల ఎం ఎల్ ఎస్ పాయింట్ లోని సమస్యలుపరిష్కరించాలంటూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలోని సివిల్ సప్లై ఆఫీస్ వద్ద సివిల్ సప్లై జిల్లా అసిస్టెంట్ మేనేజర్ మనోజ్ కుమార్,కి సమస్యను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ కేసముద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కాంట్రాక్టర్ వారికి రావలసిన డబ్బులను తగ్గించే ప్రయత్నం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నాడన్నారు అధికారులు జోక్యం చేసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని అన్నారు జిల్లాలోని అన్ని ఎం ఎల్ ఎస్పాయింట్ల వద్ద సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నారు సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పనిచేసే పాయింట్ల వద్ద అన్ని వసతులు కల్పించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకొని కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు



ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య, వంకాయలపాటి జక్కరయ్య, చొప్పరి శేఖర్, మంద భాస్కర్, పెరుగు కుమార్, వెలుగు శ్రవణ్, రాజబోయిన శ్రీను, బానోతు రాజు, ధారావత్ బిచ్చు ,తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

### ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.

### గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు.







మహబూబాబాద్,మే 13, (తరంగాలు) మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహాపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు.

ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సూపరింటెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువనేత శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



చెన్నారావుపేట మే 13 (తరంగాలు)ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు వట్టె.శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు వట్టె.భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువనేత శ్రీనివాస్ రెడ్డి గారు హాజరై కేక్ కట్ చేశారు అనంతరం యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల. అశోక్, పెండ్లి. ప్రభాకర్, బొమ్మెర.కొమ్మాలు, పులి.సారయ్య, కట్కూరి.రాజిరెడ్డి, సమ్మెట.నగేష్,దొమ్మటి. సురేష్, దొమ్మటి. కార్తీక్,బరుపట్ల.రాజు, బొమ్మెర. కట్టమల్లు, సమ్మెట. హరీష్, గర్నపల్లి. మధు రెడ్డి, గర్నపెల్లి. జైపాల్ రెడ్డి, భూపతి. సోమేశ్వర్, మండ. అఖిల్, గుల్లపల్లి. రాకేష్ , గుల్లపల్లి. కుమారస్వామి, ఎండి. బబుల్, పప్పు. ప్రకాష్, పప్పు. విష్ణు, దొనకొండ. రాజేష్, దొనకొండ. నాగరాజ్ ,వట్టే. అఖిల్, మండ. ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు

# ఐటి కమిషనర్ విషయంలో కీలక అంశాలు

## లంచంగా రూ.2.5కోట్ల విలువైన ప్లాట్ రిజిస్ట్రేషన్

హైదరాబాద్,మే13: ఇటీవల ముంబయిలో సీబీఐకి చిక్కిన హైదరాబాద్ ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్‌లాల్ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. అతను రూ.70 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సంగతి తెలిసిందే. ముంబయికి చెందిన ఎన్‌డీడబ్ల్యూ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.2.5కోట్ల విలువైన ప్లాట్‌ను లంచంగా తీసుకున్నట్లు- తేలింది. ఖమ్మం జిల్లాకు చెందిన బినామీ దండెల్ వెంకటేశ్వరుల పేరిట ఆ ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించినట్లు- అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ముంబయిలోని మరో రెండు సంస్థల నుంచి రూ.35 లక్షలు లంచం తీసుకున్నట్లు- సీబీఐ గుర్తించింది. ఈ సొమ్మును హవాలా ద్వారా స్వీకరించినట్లు- దర్యాప్తు బృందం ఆధారాలు సేకరించింది. షాపూర్జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ ట్యాక్సేషన్ ఫైల్ పెండింగ్‌ను క్లియర్ చేసేందుకు రూ.1.20 కోట్లు- లంచం డిమాండ్ చేసినట్లు సీబీఐకి స్పష్టమైన సమాచారం ఉంది. ఇద్దరు మధ్యవర్తుల ద్వారా రూ.15 లక్షలు లంచం తీసుకున్న జీవన్ లాల్.. మరో రూ.70 లక్షలు తీసుకుంటుండగా పక్కా ఆధారాలతో సీబీఐ అధికారులు పట్టు-కున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 15 మందిపై సీబీఐ అధికారులు కేసులు నమోదు చేశారు. లంచం ఇచ్చిన వారిని కూడా నిందితులుగా చేర్చారు.

# ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

## అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి

హైదరాబాద్,మే13

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రిసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రులు నిర్మాణం పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, వైద్య పరికారాలను వైద్యారోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలని సూచించారు. ప్రతీవారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేయాలని మంత్రి కోమటిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

# కుటుంబ సమేతంగా సిఎంను కలిసిన సమాచార కమిషనర్లు

హైదరాబాద్,మే13: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.

# బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి

**మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ప్రత్యామ్నాయ పంటల సాగు**

**గడప గడపకు ఆయిల్ పామ్ సాగు పెరిగిన పామాయిల్ గెలల ధరలు**

**ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/-**

**ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు**

**ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యం**

**ఆయిల్ పామ్ కర పత్రాన్ని విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్**

**ఆయిల్ పామ్ విస్తరణ పెంచాలి**

మహబూబాబాద్, మే 13, (తరంగాలు) మంగళవారం నాడు చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ జిల్లా వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికార్లతో కలిసి ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలని సాగు కు సంబందించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా లో 8,000 ఎకరాలలో సాగు జరుగుతుందని, ఆయిల్ పామ్ గెలల దిగుబడులు రైతులు పొందుతూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారని తెలిపినారు.



ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన %డ% పట్టు పరిశ్రమ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డా. మాలతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ %డ% పి. మురళి, శ్రీనివాస్, జిల్లా తెలంగాణ విత్తన అభివృద్ధి ఉద్యాన అధికారి ఎ. జె. శాంతి ప్రియదర్శిని, వ్యవసాయ అధికారి జావేద్ తదితరులు పాల్గొన్నారు, ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం





మహబూబాబాద్, మే 13 తరంగాలు: ఈనెల 18న ఇందిరా గిరి ల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. గిరిజన నియోజక వర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసిన ఆనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథతాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపాడు. గిరిణన దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ బిల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి అల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు.ఈ పథకం కింద 12,000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, (స్ప్రింక్లర్లు, అవకాడో, సామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంవద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు.ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం. గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచ నలో ప్రభుత్వం ఉండన్నారు. ఈ పథకం దేశ చరిత్ర లోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి గ్రూప్ వన్ పరీక్ష నిర్వహిందలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం. ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబో తున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల తోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల విధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2వ నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,600 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతిగ్రామంలో 60 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది. అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అబదిస్తూ వారి తరపున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. వీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆ నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పద్దాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ వాస్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఆద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాఫ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సూపరెంట్ ఇంజనీర్ నగేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్టీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి

## వరంగల్నేతలకు కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,మే13 : తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పిలుపుని చ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది..

కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొం టుందని కేటీఆర్ తెలిపారు. అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీ-ఆర్ వెల్లడించారు.

## కాశ్మీర్‌లో మళ్లీ ఉగ్రవాదుల ఏరివేత

### ముగ్గురు ఉగ్రవాలను మట్టుపెట్టిన బలగాలు


శ్రీనగర్,మే13 పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ఉగ్రవాదులను మట్టుపెట్టే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించి.. పాకిస్తాన్, పిఒకెలలోని ఉగ్రవా స్థావరాలపై భారత్ దాడి చేసింది. మరోవైపు భద్రతా బలగాలు భారత్‌లో తలదాచుకున్న ఉగ్రవాదలను అంతం చేస్తున్నారు. తాజాగా జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. షోపియాన్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. అవి అలా పెరుగుతు షోపియాన్ వరకూ విస్తరించాయి. ఉగ్రవాదలను హతం చేసేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలుగా కృషి చేసాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. తర్వాత అవి షోపియాన్‌కు విస్తరించాయి. ఆ ఉగ్రవాదులు లష్కరే తోయిబా గ్రూప్‌నకు చెందినవారిగా తెలుస్తోంది.

## నాటు తుపాకీ పేలి ముగ్గరికి గాయాలు

ఏలూరు,మే13 ఏలూరు జిల్లా కైకలూరు మండలం రామవరంలో నాటు తుపాకీ మందు పేలి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంట్లో నాటు తుపాకీలో ఉపయోగించే మందు తయారు చేస్తుండగా సామగ్రి పేలింది. ప్రమాదంలో చరణ్, సతీష్, మణి అనే ముగ్గురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. పక్షులను బెదిరించడానికి నాటు తుపాకీ మందు తయారు చేస్తుండగా ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది.

## ఎపి భవన్ బాలాజీ మందిరం సేఫ్

### కూల్చివేతను ఆపాలని సిఎం ఆదేశం



న్యూఢిల్లీ,మే13 ఢిల్లీ ఏపీ భవన్‌లో బాలాజీ మందిరం కూల్చివేతను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు, ప్రార్థనా మందిరం తొలగింపు ప్రతిపాదన అంశంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. రాష్ట్ర విభజనలో భాగంగా ఏపీ భవన్ స్థలాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పంచుకున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భవనం నిర్మించేందుకు అవసరమైన చర్యలను ఏపీ యంత్రాంగం చేపట్టింది. ఏపీ భవన్ ప్రాంగణంలో 0.37 ఎకరాల్లో పలు ఆక్రమణలు ఉన్నట్లు- అధికారులు తేల్చారు. వాటి తొలగింపునకు సంప్రదింపుల ద్వారా, చట్టబద్ధంగా గత నెల నుంచి తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు- అదే ప్రాంతంలో ఉన్న రెండు ప్రార్థనా మందిరాలను కూడా తొలగించే ప్రక్రియ చేపట్టాల్సి ఉందని అధికారులు తెలిపారు.ప్రజల, మత సంస్థల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అక్కడ స్థానికులు ఏర్పాటు- చేసుకున్న దేవాలయం తొలగింపు విషయంలో అభ్యంతరాలపై అధికారులను సీఎం చంద్రబాబు వివరణ కోరారు. ప్రార్థనా మందిరాల తొలగింపు విషయంలో సంయమనం పాటించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి సూచనలతో నిన్నటే నిర్మాణాల తొలగింపు ప్రక్రియను నిలిపివేశామని అధికారులు చెప్పారు. ఆయా మతాలకు చెందిన వారి అభిప్రాయలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## సెల్‌ఫోన్ మట్లాడుతూ పట్టాలు దాటే యత్నం

### రైలు ఢీకొనడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

చెన్నై,మే13 సెల్‌ఫోన్ ,ఎతిలో ఉంటే పరిసరాలను గమనించలేనంతగా మైమరిచిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా సెల్ ఫోన్.. ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఫోన్ మాట్లాడుతూ పట్టాలు దాటుతున్న ఆ ఇద్దరు రైలు ఢీకొని మృతి చెందారు. చెన్నైలోని స్థానిక సెయింట్ థామస్ మౌంట్‌లో ఈ ఘటన జరిగింది. పెరంబలూరుకు చెందిన మహమ్మద్ నఫూల్ (20), సబీర్ అహ్మద్ (20)లు థామస్ మౌంట్ సమీపంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. థామస్ మౌంట్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం ఇద్దరు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలు దాటు-తున్నారు. అదే సమయంలో ఎగ్మూరు నుంచి తాంబరం వైపు వెళ్తున్న సబర్బన్ రైలు దూసుకొచ్చింది. రైలు డ్రైవర్ ఎన్నిసార్లు హారన్ మోగించినా.. స్థానికులు కేకలు వేస్తున్నా యువకులు పట్టించుకోలేదు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలపైకి వచ్చేశారు. ఇద్దరినీ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. యువకుల మృతదేహాలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహమ్మద్ నఫూల్, సబీర్ అహ్మద్ కలిసి ఆదంబాక్కంలోని ఒక హాస్టల్‌లో ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కంప్యూటర్ సైన్స్. మరొకరు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం సాయంత్రం వారిద్దరూ సెయింట్ థామస్ మౌంట్ రైల్వే స్టేషన్ సమీపంలోని మైదానంలో క్రికెట్ ఆడటానికి వెళ్లారు. రాత్రి ఇద్దరు హాస్టల్‌కు తిరిగి రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది.

# చిత్తూరులో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

### పూజలుచేసి ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు



చిత్తూరు,మే13 నడివీధి గంగమ్మ జాతర వేడుకలు మంగళవారం ఉదయం చిత్తూరు నగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు కుటుంబం తొలి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి.. వేడుకలను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దంపతులు సీకే బాబు దంపతులతో కలిసి తొలి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతర వేడుకల్లో మొక్కులు తీర్చుకునేందుకు భక్తజనం పోటెత్తారు. జాతర మంగళ, బుధవారం రెండు రోజులపాటు- కొనసాగనుంది. స్థానిక వాసులే కాకుండా సమీప పొరుగు రాష్ట్రలైన తమిళ నాడు, కర్ణాటక నుంచి వేడుకల్లో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.చిత్తూరు నగరంలోని బజారువీధిలో మంగళ, బుధవారాల్లో నిర్వహించే నడివీధి గంగమ్మ జాతరకు సర్వం సిద్ధం చేసినట్లు- ధర్మకర్తలు సీకే బాబు, హేమంత్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం వేకువ జాము నాలుగు గంటలకు వంశపారంపర్య ధర్మకర్త సీకే బాబు దంపతులు అమ్మవారికి తొలిపూజ చేసి, అంబలి నైవేద్యం సమర్పించారు. రాత్రి మహా కుంభనైవేద్యం సమర్పించి, బుధవారం సాయంత్రం అమ్మవారిని జలప్రవేశం చేస్తారు. పోలీసులు, నగరపాలక, వైద్య సిబ్బంది సహకారంతో భద్రత, పారిశుధ్యం, వైద్యసాయంపై ఏర్పాట్లు- చేశారు. జాతరకు వచ్చే భక్తులకు పలుచోట్ల దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు- చేశారు. చిత్తూరు జైన్ సంఘం ఆధ్వర్యంలో రెండు లక్షల మంది భక్తులకు మజ్జిగ, తాగునీరు, పళ్లరసాలు వితరణకు ఏర్పాట్లు- చేశారు.





## ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

- మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్
- 11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి

ఇస్లామాబాద్,మే13: పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ అఫ్రిదితో పాటు- పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు- అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలకమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫీకీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుచుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

న్యూఢిల్లీ,మే13 నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శు భవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు- దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పుకొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ అవుతుంది. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొంది.

## చట్టాన్ని ఉల్లంఘించిన మేయర్

### సురేశ్ బాబుపై విచారణకు ఆదేశం

కడప,మే13: కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించి మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని కడప మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మేయర్ కుటుంబ సభ్యులకు చెందిన వర్ధిని కన్స్ట్రక్షన్స్ కంపెనీకి కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంపై కడప ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రతినిధిగా మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో నీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో సమాధానం చెప్పాలంటూ మార్చి 28న కడప మేయర్ సురేష్ బాబుకు ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. అయితే మేయర్ ఆ నోటీస్ పై హైకోర్టును ఆశ్రయించారు. రెండుసార్లు గడువు పెంచిన కోర్ట్ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు మేయర్ సురేష్ బాబు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరు కానున్నారు. సురేష్ బాబు సంజాయిషీపై ప్రభుత్వం సంతృప్తి చెందకపోతే.. ఆయనపై అనర్హత వేసే అవకాశం ఉంది.

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కూలీల ట్రాలీని ఢీకొన్న లారీ..ఐదుగురు దుర్మరణం

### ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి



గుంటూరు,మే13 పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం వినుకొండ మండలం శివాపురం వద్ద వ్యవసాయ కూలీలతో వెళ్తున్న బొలెరో ట్రాలీ.. లారీ ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో ముగ్గురు అక్కడిక క్కడే మృతి చెందారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి వ్యవసాయ కూలీలను వినుకొండకు తీసుకొస్తుండగా ప్రమాదం జరిగింది. మృతులంతా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామస్తులు, స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ప్రమాదం మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి. కూలీల కుటుంబాలు కదు పేదరికంతో బాధపడుతున్నాయి. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి వారిది. కుటుంబ సభ్యులు మృతిచెందడంతో ఆయా కుటుంబాలు తీవ్రశోకంలో మునిగిపోయాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# సంపాదకీయం

## కాల్పుల విరమణపై విమర్శలు తగవు !

యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా,పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధం లో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ధి చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచింది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్తో కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ.

# కుడితిలో పడ్డ ఎలుకలా పాక్ పరిస్థితి

### సైన్యానికి, ఉగ్రవాదులకు తలొగ్గే దుస్థితి- బలూచీ ఉద్యమం మరింత ఉధృతంతో భయం



న్యూఢిల్లీ,మే13 పాక్ పరిస్థితి ఇప్పుడు కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. భారత్ ప్రతిదాడితో ఇక మున్ముందు సాహసం చేసే పరిస్థితి లేకుండా చేసుకుంది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇవ్వడం, ఉసిగొల్పడం ద్వారా భారీ మూల్యం చెల్లించుకుంది. ఇకపోతే పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కంటే మిలటరీనే శక్తిమంతమైనది. సైన్యాన్ని ధిక్కరించి పాక్ ప్రధానమంత్రులు పదవిలో కొనసాగలేరని గతంలో అనేకమార్లు రుజువయ్యింది. గతంలో ఎంతో మంది సైన్యాధ్యక్షులు ప్రధానమంత్రులను తొలగించి పాలనా పగ్గాలు చేపట్టారు. అదే సమయంలో ఉగ్రవాద సంస్థలను కాదని స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి సైన్యానికి కూడా లేదు. సైన్యాన్ని ఉగ్రవాదులు తమ అదుపులో పెట్టుకోగా, ప్రభుత్వాలను సైన్యం తన అదుపులో పెట్టుకుంటోంది. భారత్ ఉగ్రవాదులను మట్టుపెడితే వారికి పాక్ సైన్యం నివాళి అర్పించిందంటేనే ఎంతగా వారు దుస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఉగ్రవాదులను కట్టడి చేయాలనుకునే ప్రభుత్వాలకు మనుగడ ఉండదు. కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఫలితంగా పాకిస్థాన్ అన్ని విధాలుగా నష్టపోతోంది. ఆ దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉంది. బయటి నుంచి ఆర్థిక సాయం అందని పక్షంలో పాక్ కుప్పకూలిపోతుంది. ఆర్థిక సంక్షోభం ఒకవైపు – అంతర్గత పోరు మరోవైపు ఆ దేశాన్ని కుంగదీస్తున్నప్పటికీ ఉగ్రవాదులు మతపరమైన ఉన్మాదంతో ఊగిపోతున్నారు. మరోవైపు పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం భూ భాగమైన బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలని కోరుకుంటోంది. ఇందుకోసం బలూచీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో భారత్‌తో సయోధ్యకుమించిన మార్గం లేదు. అందుకే కాల్పుల విరమణకు పాక్ ముందుకు వచ్చింది. ఇందులో పాక్ రాయబేరమే ఎక్కువ. దానికి అంతర్జాతీయ మద్దతు కావాలి. రుణం కావాలి. అందుకే ట్రంప్ కాళ్లావేళ్లా పడి రుణం కోసం కాల్పుల విరమణకు సిద్ధపడింది. అయితే ఇది అక్కడి ఉగ్రవాదులకు, సైన్యానికి రుచించకున్నా తప్పని పరిస్థితి.

మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మనకు 1947లో స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా పూర్తిగా తెలియదు. అయితే ఆనాడు బంగ్లాను కోల్పోయిన పాక్ ఇప్ఉడు మొండగా ముందకు వెళితే బలూచీని కూడా కోల్పోవడం ఖాయం. అందుకే బలూచీని కాపాడుకునే క్రమంలో కాల్పులకు దూరంగా ఉండడానికి కూడా ఓ కారణంగా చూడాలి.

# ముక్తిమార్గం ..చార్‌ధామ్ యాత్ర



నైనిటాల్,మే13 మనదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల గంగోత్రి, యమునోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్‌లను కలిపి చార్ ధామ్ అని పిలుస్తారు. ఈ ఏడాది అక్షయ తృతీయ రోజున చార్‌ధామ్ యాత్ర మొదలైంది. లక్షలాదిమంది హిందువులు ఈ యాత్రలో పాల్గొందామనుకునే సమయంలో పహల్గామ్ దాడి జరిగింది. అయితే కాల్పుల విరమణ జరగడంతో ఇప్పుడు చార్‌ధామ్ యాత్రకు నమ్మకం ఏర్పాడింది. ప్రభుత్వం కూడా గతం కన్నా మిన్నగా భద్రతా ఏర్పాట్లను చేసింది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జననమరణ చక్రభ్రమణం నుంచి విముక్తి దొరకు తుందని నమ్మకం. కేదార్ నాథ్ జ్యోతిర్లింగ దర్శనం తర్వాత స్వామివారి అభిషేక జలం స్వీకరించిన భక్తులకు తప్పక మోక్షం సంప్రాప్తిస్తుందని చెప్తారు. బద్రీనాథ్ దామ్ సందర్శన చేసిన వారు తిరిగి గర్భప్రవేశం చెయ్యడని, ముక్తిని పొందుతాడని శాస్త్రం చెబుతోంది. చార్‌ధామ్ ప్రయాణం వెనుకున్న కారణాలు, ఈ యాత్ర ప్రాశస్థ్యం కారణంగా ప్రజలు చార్‌ధామ్ యాత్రకు ఆసక్తి చూపుతారు. ఈ యాత్ర చేయడం వల్ల జీవితానికి ఎన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు లభిస్తాయని ప్రశస్తి. పరమాత్ముడితో అనుసంధానం చేసే యాత్రే చార్‌ధామ్ యాత్ర. తీర్థయాత్ర చేసే సంకల్పం చేశారంటేనే ఎక్కడో సాత్వికత ఉందని అర్థం. చార్ ధామ్ ఒక సుదీర్ఘ తీర్థయాత్ర. ఈ యాత్ర ఆసాంతం మనసు ఒక పవిత్ర భావనతో ఉంటుంది. ఫలితంగా సానుకూల శక్తులను ఆకర్షించగలుగుతారు. ఈ యాత్ర జీవిత లక్ష్యాలను అర్థం చేసుకోవడంలో మీకు ఎంతో తొడ్పడుతుంది. నిజానికి ఈ యాత్ర జీవన యానానికి ఒక మార్గదర్శనం వంటిది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జన్మజన్మలుగా వెంటాడుతున్న పాపాలు ప్రక్షాళన అవుతాయని విశ్వాసం. తెలిసీ తెలియక చేసిన అన్ని తప్పులకు ఈ యాత్ర ద్వారా మన్నింపు దొరుకుతుందని నమ్మకం.

చార్ ధామ్ యాత్ర చేసి వచ్చిన వారు మరింత జాగరూకతతో ఇక జీవితంలో పాపాలు చెయ్యకుండా జీవించాల్సి ఉంటుందని నమ్ముతారు. చార్‌ధామ్ లో కేవలం దైవదర్శనం మాత్రమే కాదు, ప్రకృతిలో లీనమైన భగవద్దర్శనం జరుగుతుంది. గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ లలోని ప్రకృతి అందాలు ఒక అద్భుతమైన అనుభూతి ఇస్తుంది. చార్‌ధామ్ యాత్ర శరీరానికి అరోగ్యాన్ని ప్రసాధిస్తుంది. ఆయుశ్శును పెంచుతుంది. చార్‌ధామ్ యాత్ర చాలా కష్టాలకోర్చి చెయ్యవలసిన యాత్ర. ఇక్కడి వాతావరణం చాలా స్వచ్ఛంగా ఉంటుంది. పర్యావరణం కాలుష్యరహితంగా ఉంటు ది. భక్తి మనసును శుద్ధి చేస్తే అక్కడి పర్యావరణం నీళ్లు శరీరాన్ని శుద్ధి చేస్తుంది.హిందూ సంస్కృతిపై అవగాహన కోసం చాలా మంది విదేశీయులు ఈ యాత్ర కోసం మనదేశానికి వస్తుంటారు అక్కడి ప్రజల జీవన విధానం, వారు ధరించే దుస్తులు, ఇతర నమ్మకాల గురించి తెలుసుకుంటారు.

అక్కడి సమాజానికి దగ్గరగా మసలడం ద్వారా, సంస్కృతిని ఆకళింపు చేసుకోవడం ద్వారా సహజంగానే ప్రవర్తనలో పరివర్తనను స్వయంగా గుర్తించవచ్చు. ఈ పరివర్తన మన జీవితంలో గొప్ప మార్పుకు కారణం అవుతుంది.

# మద్యం కేసులో మరో కీలక పరిణామం

### మైసూరులో బాలాజీ గోవిందప్ప అరెస్ట్- విజయవాడకు తరలించిన సిట్ అధికారులు



విజయవాడ,మే13(ఆర్ఎన్ఎ): ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరొకరు అరెస్టు అయ్యారు. కీలక నిందితుడు బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో మంగళవారం ఉదయం గోవిందప్పను అరెస్ట్ చేసి.. విజయవాడకు తీసుకొస్తున్నారు. భారతీ సిమెంట్స్‌లో గోవిందప్ప డైరెక్టర్‌గా ఉన్నారు. లిక్కర్ స్కాం కేసులో అయన ఏ33గా ఉన్నారు. గోవిందప్ప ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. సుప్రీం కోర్టులో పిటిషన్ విచారణ దశలో ఉంది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణకు హాజరుకావాలంటూ బాలాజీ గోవిందప్పతో పాటు- సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డికి 3 రోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో గత ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ముగ్గురిని ఆదేశించారు. అయితే వీరు ఆ నోటీసులను బేఖాతరు చేస్తూ.. విచారణకు డుమ్మా కొట్టారు. గోవిందప్ప మైసూరులో ఉన్నాడన్న పక్కా సమాచారంతో.. సిట్ అధికారులు అక్కడికి వెళ్లి ఈరోజు అరెస్ట్ చేశారు. గోవిందప్ప అరెస్టుతో లిక్కర్ కేసులో అరెస్టుల సంఖ్య ఐదుకి చేరింది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు- మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు. కాగా వైఎస్ జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు- ధనుంజయరెడ్డి పాత్ర కీలకం. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావే శమ య్యేవారని సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper




# ఆధ్యాత్మిక సేవలో కోహ్లీ దంపతులు..

టీమిండియా స్టార్ ప్లేయర్ మాజీ కెప్టెన్ కింగ్ కోహ్లీ సోమవారం టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మరుసటి రోజు కోహ్లీ తన సతీమణి అనుష్కశర్మతో కలిసి యూపీలోని బృందావన్ దామ్‌ను సందర్శించారు. అక్కడ ఆధ్యాత్మిక గురువైన ప్రేమానంద్ మహారాజ్ కలిసిన కోహ్లీ, అనుష్క దంపతులు ఆధ్యాత్మిక గురువు నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అక్కడికి వచ్చిన ఈ జంటకు ప్రేమానంద్ మహారాజ్ ఆధ్యాత్మిక బోధనలు చేశారు. అయితే కోహ్లీ దంపతులు ఈ ఆశ్రమాన్ని సదర్శించడం ఇదే మొదటి సారి ఏం కాదు.. ఇంతకు ముందు కూడా చాలా సార్లు వీరు ఇక్కడికి వచ్చారు.అయితే కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత వ్యక్తిగతంగా పాల్గొన్న మొదటి కార్యక్రమం ఇది. ఈ ఆధ్యాత్మిక క్షేత్రంలో సెలబ్రిటీ దంపతులను చూసిన కొందరు అభిమానులు ఈ ఫోటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి. అయితే విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల సుదీర్ఘ టెస్ట్ క్రికెట్ ఫార్మాట్‌కు సోమవారం గుడ్‌బై చెప్పారు. అయితే 2011లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌తో కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన కోహ్లీ ఇప్పటి వరకు 123 మ్యాచ్‌లు ఆడాడు. అయితే కోహ్లీ టెస్టుల్లో ఇప్పటి వరకు 9,230 పరుగులు చేయగా అందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే తాజాగా టెస్ట్ క్రికెట్, గతంలో భారత్ టీ20 వరల్డ్ కప్ తర్వాత టీ20 ఫార్మట్‌లకు గుడ్‌బై చెప్పిన కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగనున్నాడు.

# కోహ్లీ, రోహిత్‌ల పనైపోయింది..

## గవాస్కర్ సంచలన వ్యాఖ్యలు!



టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచకప్ ఆడలేరని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నారు. కోహ్లీ, రోహిత్‌ల పనైపోయిందని అభిప్రాయపడ్డారు. కోహ్లీ, రోహిత్‌లకు వన్డే ప్రపంచకప్ 2027 ఆడాలని ఉన్నా ప్రాక్టీకల్‌గా ఇది సాధ్యం కాదని గవాస్కర్ చెప్పారు.ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్, కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. అయితే వన్డే ఫార్మాట్‌లో కొనసాగుతామని చెప్పిన ఈ ఇద్దరూ.. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే తమ లక్ష్యమని కూడా చెప్పారు. ఫ్యాన్స్ సైతం కోహ్లీ, రోహిత్.. వన్డే ప్రపంచకప్ 2027 గెలిచి.. సగర్వంగా ఆటకు వీడ్కోలు పలకాలని అభిప్రాయపడుతున్నారు.ఈ క్రమంలోనే ఈ ఇద్దరి భవిష్యత్తు గురించి మాట్లాడిన గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో అద్భుతంగా ఆడుతారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. కానీ 2027 వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగుతారా? అంటే అవునని చెప్పలేం. ఎందుకంటే అప్పటికీ ఈ ఇద్దరిలో ఇప్పటిలానే దూకుడుగా.. నిలకడగా ఆడే సత్తా ఉంటుందా? అని సెలెక్షన్ కమిటీ ఆలోచిస్తుంది. వారిద్దరూ ఆడగలరని సెలెక్టర్లు భావిస్తే.. 2027 వన్డే ప్రపంచకప్ బరిలో నిలుస్తారు. నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం రోహిత్, కోహ్లీ 2027 వన్డే ప్రపంచకప్ ఆడలేరు. కానీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తూ.. సెంచరీల మీద సెంచరీలు చేస్తే ఆ దేవుడు కూడా జట్టు నుంచి ఈ ఇద్దర్నీ తప్పించలేరు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు కాకుండా జస్‌ప్రీత్ బుమ్రాకు అప్పగించాలని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. 'జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్‌గా నియమిస్తే.. తన పనిభారం గురించి బాగా తెలుసుకోగలడు. అలా కాకుండా మరో ఆటగాడిని కెప్టెన్‌గా నియమిస్తే.. వారు బుమ్రా నుంచి ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయించవచ్చు. కానీ బుమ్రానే కెప్టెన్‌గా ఉంటే.. విశ్రాంతి కావాలన్నప్పుడు తీసుకుంటాడు. బుమ్రాకు అద్భుతమైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. అతను ముందుండి జట్టును నడిపిస్తాడు. ఇతర ఆటగాళ్లపై అనవసరమైన ఒత్తిడి తీసుకురాడు. కొన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో బుమ్రా భారత జట్టును అద్భుతంగా నడిపించాడు. బుమ్రా కెప్టెన్‌గా ఉంటేనే అతనికి గాయల బెడద ఉండదు.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు.




# విరాట్ కు దేశం ఘనంగా వీడ్కోలు పలుకుతోంది

ఆటాడేవాళ్లుంటారు.. వేటాడేవాళ్లుంటారు. ఆటలో వేటాడే యోధులు అరుదుగా ఉంటారు. ఆటను ఆటాడుకున్న అలాంటి వాడొకడున్నాడు.. ఆ ఆట పేరు క్రికెట్ అయితే.. ఆ వేట పేరు విరాట్ కోహ్లీ.. ఇంత బిల్డప్ అవసరమా.. ? అతను ఆల్‌టైమ్ గ్రేటా అని అడిగేవాళ్లు చాలామంది ఉండొచ్చు. దానిపై చాలా చర్చ జరగొచ్చు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ గుడ్‌బై.. మోడ్రన్ టెస్ట్ క్రికెట్‌ను రీ డిఫైన్ చేసిన ప్లేయర్లలో ఒకడైన విరాట్ అలా సింపుల్‌గా సైలంట్‌గా వెళ్లిపోతాడని ఏ క్రికెట్ అభిమాని కూడా ఊహించలేదు. అచ్చమైన ఆటకు అసలైన ప్లేయర్ వీడ్కోలు చెప్పడం ఎవరికి నచ్చుతుంది%ొ%?ఓ ఆటగాడు వెళ్లిపోతే ఈ స్థాయిలో పొగడ్తలు అవసరమా.. క్రికెట్‌లో ఇంతకంటే వస్తాదుల్లేరా అని చాలామందికి కంప్లెయింట్ ఉండొచ్చు. డాన్ బ్రాడ్‌మన్ కన్నా పెద్దోడా.. గ్యారీ సోబర్స్ కన్నా గొప్పోడా.. బ్రియాన్ లారా కన్నా బ్రిలియంటా.. లేక ప్రపంచ చరిత్రలోనే ఎవరికీ లేని రికార్డును సృష్టించిన క్రికెట్ దేవుడు.. సచిన్ కన్నా గొప్పోడా.. అనొచ్చు. వాళ్లందరితో పోలిక కాదు. ఆ మాటకొస్తే.. కేవలం టెస్ట్ క్రికెట్ మాత్రమే తీసుకుంటే అతనితో సమఉజ్జీలుగా నిలిచే స్మిత్, రూట్ వంటి వాళ్లు కూడా ఉన్నారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న క్రికెట్‌లో వేల మంది అంతర్జాతీయ క్రికటెర్లు వచ్చారు. అందులో గ్రేటెస్ట్‌లు చాలా మందున్నారు. మరెందుకు విరాట్ గురించి అంటే చెప్పుకోవడానికి చాలా ఉంది .ఇండియాలో క్రికెట్ అనేది ఎమోషన్.. కోట్లామందిని కలిపే భావోద్వేగం.. కోట్లమందికి ఆరాధ్యుడైన సచిన్‌లో అలాంటి ఎమోషన్ లేదు. ఇంకా చెప్పాలంటే.. నేటి ఆధునిక భారతీయ క్రికెట్‌కు అతను ముఖచిత్రం. 82 అంతర్జాతీయ సెంచరీలో%ొ% 27 వేల పరుగులో.. కాదు విరాట్ అంటే%ొ%! లేదా ఇప్పుడు టెస్టుల నుంచి రిటైరయ్యాడు కాబట్టి.. 30 సెంచరీలు.. 31 ఆఫ్ సెంటరీలు.. 9230 పరుగులు , ఇండియాలో టాప్ -4 టెస్ట్ టాపర్ ఇలాంటివి కూడా కాదు. విరాట్ అంటే అతని ఆటిట్యూడ్..! అడ్డకొట్టుడు.. దంచికొట్టుళ్లే రివాజైన పొట్టి క్రికెట్ జమానాలో అసలైన క్రికెట్ అంటే ఏంటో చూపించడం మామూలు విషయం కాదు కదా.. తన కళాత్మకమైన ఆటతో టెస్ట్ క్రికెట్‌కు కళ తెచ్చినవాడు. అందరికీ ఉన్నట్లే.. విరాట్‌కు క్రికెట్‌లో ఓ బలహీనత ఉంది. అది మినహా అతను పర్‌ఫెక్ట్ టెక్నిక్ ప్లేయర్. లెజండరీ సునీల్ గవాస్కర్, సచిన్, ద్రవిడ్, లక్ష్మణ్ లాంటి గొప్ప టెస్ట్ ప్లేయర్లతో సమానంగా ఈ నాటి క్రికెటర్లు రాణించాలంటే అది విరాట్ అయితేనే సాధ్యం. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ ది టైమ్ %+.ూ.ూా.ు% అంటాం. ముఖ్యంగా క్రీడల్లో ఉపయోగించే ఈ మాటను అత్యంత ప్రతిభ చూపిన వాళ్లకే ఉపయోగిస్తాం. ఒక ఆటగాడిగా అతనికున్న రికార్డులే అతనేంటో చెబుతాయి. వర్థమాన క్రికెట్‌లో దాదాపు అసాధ్యం అనుకునే సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల ఫీట్‌ను బ్రేక్ చేయగలిగినవాడు విరాట్ అని అంతా విశ్వసించారు. ఈవెన్ సచిన్ కూడా అది విరాట్ కు మాత్రమే సాధ్యం అని చెప్పాడు. ఏమైనా విరాట్ నిష్క్రమణతో ఆ రికార్డ్ పదిలంగా ఉండే అవకాశాలున్నాయి. తక్కవ టెస్టులు , వన్డేలు జరుగుతున్న తరుణంలో 82 సెంచరీలు చేయడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ఒక్కో ఆటగాడికి ఒక్కో తరహా ఇమేజ్ ఉంటుంది. టెస్ట్, వన్డే ప్లేయర్లు అని... అయితే టెస్టు, వన్డే, టీ-20 , %×ూా% ఇలా అన్నింటిలో అంతే ఇంపాక్ట్ ఇచ్చింది వన్ అండ్ ఓన్లీ కోహ్లీ. ఈ మూడు ఫార్మాట్లలో %×జజ చీశీ%.1 గా నిలిచింది %శీఅవ ఖఅన ూఅశ్రీఎ% కోహ్లీనే. ఆ తర్వాత ఈ ఫీట్ ఉంది.... మన బౌలర్ బుమ్రాకు.. !ఇండియన్ క్రికెట్ రూపరేఖలను మార్చిన కెప్టెన్‌గా సౌరభ్ గంగూలీని చెబుతారు. దానిని కొనసాగించనవాడు... ధోనీ... ఇక కోహ్లీ అయితే ఆట యాటిట్యూడ్‌నే మార్చేశాడు. అది అనేక సందర్బాల్లో కనిపించింది. అతని రికార్డుల్లో చూపిస్తోంది. 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ.. తాను ఆటగాడిగా ఓడిపోయింది.. 31టెస్టుల్లో మాత్రమే . ఇందులో మిగతా ఆటగాళ్ల పాత్ర ఉన్నా.. ప్రధాన ఆటగాడిగా కోహ్లీ ఎన్నో టెస్టులు గెలిపించాడు. ఇక కెప్టెన్‌గా 68 టెస్టులకు నాయకత్వం వహించిన విరాట్ ఓడిపోయింది 17 టెస్టులు మాత్రమే. ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ రేట్. 2021 లో ఇంగ్లండ్‌లో అప్పటికే రెండు టెస్టులను కోల్పోయిన భారత్ తిరిగి పుంజుకుని సిరీస్‌ను కూడా కొట్టగలిగిందంటే.. అది కోహ్లీకున్న కసే. విరాట్ అప్పటి టీమ్‌ను ఎలా మోటివేట్ చేశాడో... స్టంప్ మైక్‌లో రికార్డ్ అయిందివిరాట్ అంటేనే ధైర్యం .. అందుకే తన మొదటి టెస్టులోనే అప్పటికే అత్యంత సీనియర్ , ధోనికి క్లోజ్ కూడా అయినటువంటి అశ్విన్‌ను కాదని కరణ్ శర్మను పిక్ చేశాడు. తనను పక్కన పెడుతున్నాడని గ్రహించి బీసీసీఐ ప్రెసిడెంట్‌గా ఉన్న గంగూలీతోనే గొడవకు దిగాడు. అంతెందుకు తనను వన్డే క్రికెట్ కెప్టెన్‌గా తప్పిస్తున్నారని ముందే తెలిసిపోయింది అతనికి.. కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో టెస్ట్ కెప్టెన్సీ కూడా నాకు అక్కర్లేదు పొమ్మన్నాడు. కొంత కాలం కెప్టెన్ గా చేసి ఉంటే.. ఇండియా తరపునే కాదు.. ప్రపంచంలోనే అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లు గెలిచిన కెప్టెన్ అయ్యుండే వాడు. 10వేల క్లబ్ అన్నది ఏ ఆటగాడికైనా ఓ డ్రీమ్. దానికి దగ్గరలో ఉండి కూడా టెస్ట్ క్రికెట్‌ను వదిలేశాడు. అంతెందుకు ఇప్పుడు విరాట్ రిటైర్మెంట్‌ను బీసీసీఐ ఒప్పుకోకపోయినా.. అతను మాట వినలేదు. విరాట్ కోరుకుంటే.. టెస్ట్ క్రికెట్‌కు తాను ఇచ్చిన దానికి బీసీసీఐ ఓ ఘనమైన వీడ్కోలు ఇచ్చేది. కానీ తాను మాత్రం సైలంట్‌గా సైడైపోయాడు

# క్రికెట్ ఫ్యాన్స్‌కు బీసీసీఐ గుడ్‌న్యూస్

## మే 17న ఐపీఎల్ తిరిగి ప్రారంభం



భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ క్రికెట్ ప్రేమికులకు శుభవార్త చెప్పింది. ఐపీఎల్ 2025 పునఃప్రారంభ తేదీని ప్రకటించింది. ఐపీఎల్ 2025 మే 17న తిరిగి ప్రారంభమవుతుంది. ఇటీవల భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ ఈ లీగ్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం తెలిసిందే. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రకటన అనంతరం ఉద్రిక్తతలు తగ్గడంతో లీగ్ కంటిన్యూ చేయాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. "భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఐపీఎల్ మ్యాచ్‌ల పునఃప్రారంభాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం, భద్రతా సంస్థలతో సంప్రదింపుల తరువాత సీజన్ మిగిలిన మ్యాచ్‌లు కొనసాగించాలని నిర్ణయించింది. మే 17వ తేదీన రీస్టార్ట్ కానుండగా, జూన్ 3, 2025 న జరిగే ఫైనల్‌తో ఐపీఎల్ ముగియనుంది.కేవలం 6 వేదికలలో మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి. బీసీసీఐ సవరించిన ఐపీఎల్ షెడ్యూల్‌లో రెండు డబుల్ హెడర్లు ఉన్నాయి, అవి రెండు ఆదివారాల్లో జరుగుతాయి. ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సంబంధించిన వేదిక వివరాలను తరువాత ప్రకటిస్తాం" అని అధికారిక ప్రకటనలో పేర్కొంది. భారతదేశ సాయుధ దళాల ధైర్యసాహసాలకు బీసీసీఐ మరోసారి సెల్యూట్ చేసింది. దేశం కోసం వారు చేసే పోరాటం ప్రజలను ప్రశాంతంగా ఉంచుతుంది. దేశంలో అంతా సజావుగా ఉండటానికి వారి కృషి కారణం. భారత బలగాల చర్యలతోనే బీసీసీఐ మిగిలిన ఐపీఎల్ లీగ్ పూర్తి చేయనుంది. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నడుచుకుంటుందని మరోసారి బోర్డు స్పష్టం చేసింది. ఇప్పటివరకు 2025లో, 3 జట్లు ప్లేఆఫ్ పోటీ రేసు నుంచి నిష్క్రమించాయి. 5 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్ నుంచి తప్పుకున్న మొదటి జట్టుగా మారింది, మాజీ ఛాంపియన్స్ రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు కూడా ప్లే ఆఫ్ రేసు నుంచి తప్పుకున్నాయి. ప్రస్తుత ఛాంపియన్లు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ చివరి మ్యాచ్‌లో చెన్నైచేతిలో ఓటమిని చవిచూశారు. దాంతో వారి ప్లే ఆఫ్ అవకాశాలు మరింత క్లిష్టతరం అయ్యాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 3 స్థానాల్లో ఉన్నాయి. వరుస విజయాలు సాధిస్తున్న ముంబై కూడా ప్లే ఆఫ్ రేసులో బెర్త్ కోసం చూస్తోంది.

Stv NEWS నమస్తే ఇండియా తెలుగు దిన పత్రిక

# మళ్లీ నష్టాల్లోకి జారిన స్టాక్ మార్కెట్లు..

1200 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గత వారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూసిన స్టాక్‌మార్కెట్లకు కాల్పుల విరమణ ఒప్పందం మంచి జోష్‌ను ఇచ్చింది. సూచీలు సోమవారం భారీ లాభాలను ఆర్జించాయి. అయితే గరిష్టాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో మంగళవారం సూచీలు నష్టాలను మూటగట్టుక ున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకు పైగా కోల్పోయింది. నిఫ్టీ కూడా అదే బాటలో నడిచిం సోమవారం ముగింపు (82, 429)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగింది.




# ఫార్మా కంపెనీలకు ట్రంప్ అల్టిమేటం

- నెల రోజుల్లో ధరలు తగ్గించాల్సిందే
- లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక
- భారత్‌లో పెరగనున్న ఔషధాల ధరలు!
- ఎగుమతులపైనా ప్రభావం



న్యూఢిల్లీ: సుంకాల పోటుతో ప్రపంచ వాణిజ్యాన్ని అతలాకుతలం చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దృష్టి ఇప్పుడు ఫార్మా కంపెనీలపై పడింది. ఇక నుంచి అమెరికాలో ఔషధాలను విక్రయించే ఫార్మా కంపెనీలు.. అమెరికాతో అత్యంత ప్రాధాన్యతా హోదా (ఎంఎఫ్ఎన్) ఉన్న దేశాల్లో.. ఏ దేశంలో తక్కువ ధరకు తమ ఔషధాలను అమ్ముతాయో, అదే ధరను తమ దేశంలో అమలు చేయబోతున్నట్టు ప్రకటించారు. డాక్టర్ల సిఫారసు (ప్రిస్క్రిప్షన్)పై అమ్మే ఔషధాలకు ఇది వర్తిస్తుంది. దీంతో అమెరికాలో ఈ ఔషధాల ధరలు 30 నుంచి 80 శాతం వరకు తగ్గుతుందన్నారు. నెల రోజుల్లో ఫార్మా కంపెనీలు తమ ఔషధాల ధరలు తగ్గించకపోతే ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ద్వారా దీన్ని అమలు చేస్తామని డొనాల్డ్ ట్రంప్ మరీ హెచ్చరించారు.వర్ధమాన దేశాలకు ఇబ్బందే: అమెరికా ఈ విధానాన్ని అమలు చేస్తే భారత్‌తో సహా అనేక దేశాల్లో ఔషధాల ధరలు పెరగనున్నాయి. ఫార్మా కంపెనీలు తమ పేటెంట్, ఆఫ్ పేటెంట్ ఔషధాలను విస్తృత మార్కెట్ లేదా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నేరుగా లేదా స్థానిక ఫార్మా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని ధరలు తగ్గించి ఇతర దేశాల్లో అమ్ముతుంటాయి. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వస్తే ఇక అది కుదరకపోవచ్చు. ఈ కంపెనీలు తమ లాభాలను కాపాడుకునేందుకు అమెరికాతో సమాన స్థాయిలో వర్ధమాన దేశాల్లోనూ ధరలు నిర్ణయించే

అవకాశం ఉంది. అదే జరిగితే అనేక దేశాల్లోని పేదలకు ప్రిస్క్రిప్షన్ ఔషధాలు భారమయ్యే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.

# కిమ్స్ హాస్పిటల్స్ లాభం రూ 106 కోట్లు




హైదరాబాద్ కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్ (కిమ్స్ హాస్పిటల్స్).. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.801 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.106 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.637 కోట్లుగా ఉండగా లాభం రూ.72 కోట్లుగా ఉంది. మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,067 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.415 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం అన్ని రకాలుగా బాగుందని, కేరళలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించటంతో పాటు వివిధ ప్రాంతాల్లో కొత్త యూనిట్లను అందు బాటులోకి తీసుకురావటం ఎంతగానో కలిసి వచ్చిందని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బీ భాస్కర్ రావు తెలిపారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో మహారా ష్ట్రలోని థానేలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించగా ప్రస్తుత ఆర్థిక సంవ త్సరం ద్వితీయార్థంలో బెంగళూరులో రెండు కొత్త యూనిట్లను అందుబా టులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

## కచ్చితంగా వీటిని తీసుకోవాలి..!



పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజెన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.

### ఒత్తిడిని తగ్గించుకోవాలి..

పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి. అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (%చీ×ని%) చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

# ఈ చిట్కాలను పాటిస్తే మీ పెదవులు సహజసిద్ధంగా పింక్ రంగులోకి మారి అందంగా కనిపిస్తాయి..!

చర్మం, శిరోజాల తరువాత చాలా మంది అందంగా కనిపించాలని కోరుకునే అవయవాల్లో పెదవులు మూడో స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మహిళలు ఎక్కువగా పెదవుల అందానికి ప్రాధాన్య తను ఇస్తుంటారు. పెదవులు అందవిహీనంగా కనిపిస్తే ఎవరికీ మనశ్శాంతిగా ఉండదు. పెదవులు పొడిబారడం లేదా నల్లగా మారడం, కాంతిని కోల్పోవడం వంటివి జరుగుతుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే పెదవుల అందానికి ఖరీదైన బ్యూటీ పార్లర్ చికిత్సలు అవసరం లేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే అత్యంత సహజసిద్ధంగా పెదవులను అందంగా మార్చుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెదవులను అందంగా మార్చడ ంలో చక్కెర, తేనె ఎంతగానో ఉపయోగపడతాయి. రెండింటినీ కలిపి పేస్ట్‌లా చేసి పెదవులపై మసాజ్ చేసినట్లు రాయాలి. దీంతో మృత చర్మ కణాలు పోతాయి. పెదవులు కాంతివంతంగా మారి అందంగా కనిపిస్తాయి. ఈ చిట్కాను వారంలో 2 సార్లు పాటించాలి.పెదవులను అందంగా మార్చడంలో కొబ్బరినూనె కూడా పనిచేస్తుంది. ఈ నూనెను చాలా మంది శిరోజాల సంరక్షణకు ఉపయోగిస్తుంటారు. కానీ కొబ్బరినూనెను రాయడం వల్ల పెదవులు కూడా అందంగా మారి రక్షించబడతాయి. రాత్రి పూట నిద్రకు ముందు కొద్దిగా కొబ్బరినూనెను పెదవులకు మసాజ్ చేసినట్లు రాయాలి. ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే పెదవులు మృదువుగా మారుతాయి. సహజసిద్ధమైన నిగారింపును పొందుతాయి. పెదవులు పొడిబారడం తగ్గుతుంది. తేనె పెదవులకు తేమను అందిస్తుంది. తేనెను కొద్దిగా తీసుకుని పెదవులకు రాసి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే పెదవులు అందంగా మారుతాయి. పెదవులపై ఉండే నలుపు దనం పోతుంది. మృత చర్మ కణాలు తొలగిపోయి పెదవులు కాంతివంతంగా కనిపిస్తాయి.

### బీట్ రూట్ జ్యూస్..

పెదవులపై బీట్‌రూట్ జ్యూస్‌ను అప్లై చేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. కొద్దిగా బీట్ రూట్ జ్యూస్‌లో ముల్లంగి రసం కలిపి పెదవులపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే మీ పెదవులపై ఉండే నలుపుదనం తగ్గిపోతుంది. మీ పెదవులు సహజసిద్ధంగా పింక్ రంగులోకి మారుతాయి. కలబంద గుజ్జును కొద్దిగా తీసుకుని పెదవులపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. కలబందలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు పెదవుల వాపులను తగ్గించి ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. దీంతో పెదవులు సహజసిద్ధమైన నిగారింపును పొందుతాయి. రాత్రి పూట పెదవులపై కాస్త నెయ్యిని రాసి ఉదయం




కడిగేస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. అయితే నెయ్యిని ఉపయోగించే ముందు కాస్త వేడి చేస్తే మంచిది.

### పాలు, గులాబీల మిశ్రమం..

రాత్రంతా గులాబీ పువ్వుల రెక్కలను పాలలో వేసి నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మిశ్రమాన్ని మెత్తని పేస్ట్‌లా చేయాలి. దాన్ని పెదవులపై రాయాలి. 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పెదవులు పింక్ రంగులోకి సహజసిద్ధంగా మారిపోతాయి. రాత్రి పూట నిద్రకు ముందు పెదవులపై బాదంనూనెను రాస్తున్నా ప్రయోజనం ఉంటుంది. పెదవులు సురక్షితంగా ఉంటాయి. ఈ విధంగా పలు చిట్కాలను పాటించడం వల్ల పెదవులపై ఉండే మృత చర్మ కణాలను తొలగించడంతోపాటు పెదవులను సహజసిద్ధంగా అందంగా మారేలా చేయవచ్చు.

# సుఖనిద్రకు ఫార్ములా...



అలసిన శరీరం సేదతీరాలంటే... కంటినిండా నిద్రకు మించిన మార్గం లేదు. నిద్ర సరిగా లేదంటే... తలనొప్పి, ఊబకాయం, మధు మేహం, మానసిక ఒత్తిడి వంటి అనేక సమస్యలు చుట్టుముడతాయి. నిద్రలేమికి చెక్ పెట్టాలంటే 10-3-2-1 ఫార్ములాని పాటించాలని సూచిస్తున్నారు నిపుణులు. నిద్రకు మంత్రంలా పనిచేసే ఈ నయా సూత్రం ఏమిటంటే...

10-3-2-1 సుఖనిద్రకు ఫార్ములా...

### 10 గంటల ముందు...

కెఫిన్ ఉత్పత్తులు సేవించాలనుకుంటే గనుక.. నిద్రపోవడానికి 10 గంటల ముందే తీసుకోవాలి. తర్వాత వాటి జోలికెళ్లకూడదు. ఎందుకంటే అవి మెదడును విశ్రాంతి దశలోకి వెళ్లనివ్వవు. పైగా చురుగ్గా ఉంచుతాయి. దాంతో ఎంత గింజుకున్నా నిద్ర రాదు. అందుకే ఉదయం పూట మాత్రమే కెఫిన్ ఉండే టీ, కాఫీ వంటివి తీసుకోవాలి.

### 3 గంటల ముందు...

రాత్రిపూట ఆలస్యంగా కడుపునిండా భోజనం చేయటం, జీర్ణం కాని పదార్థాలు తినటం వల్ల... గుండె వేగం, శరీర ఉష్ణోగ్రత పెరుగుతాయి. ఇవి నిద్రను దెబ్బతీస్తాయి. కాబట్టి నిద్ర పోవడానికి మూడు గంటల ముందే భోజనం ముగించేయాలి. కొవ్వు పదార్థాలకు బదులు తేలికగా జీర్ణమయ్యేవి తినాలి.

### 2 గంటల ముందు...

కొందరు రాత్రుళ్లు మేల్కొని పనులు చక్కబెడుతుంటారు. పెండింగ్ వర్క్ అంతా పూర్తి చేసి పడుకోవాలని భావిస్తుంటారు. అయితే క్రమక్రమంగా ఈ అలవాటు నిద్ర లేమికి దారితీస్తుంది. అందుకే రాత్రివేళ నిద్రకు ఆటంకం కలిగేలా పనులు పెట్టుకోకపోవడం మంచిది. ఒకవేళ ఏదైనా పని ఉంటే గనుక నిద్రకు 2 గంటల ముందే పూర్తి చేసుకోవాలి.

### 1 గంట ముందు...

నిద్రపోవడానికి ఒక గంట ముందే ఫోన్, టీవీ, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లన్నింటినీ ఆఫ్ చేయాలి. పడకగదిలో ఇలాంటి పరికరాలేవీ లేకుండా చూసుకోవాలి. అప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుంది. కంటిపై నీలికాంతి (బ్లూ లైట్) ప్రభావం లేకుండా హాయిగా నిద్ర పడుతుంది.


# నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ




ముందు అనుకున్న స్టోరీ వేరన్న లోకేశ్ కనగరాజు

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు- తెలిపారు.

రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు- అనిపించింది.




# డబుల్ డోస్.. హర్రర్, ఫన్‌తో తెలుగులోనూ వస్తున్న సంతానం

వరుస విజయవంతమైన చిత్రాలతో దూసుకుపోతున్న హీరో సంతానం. గత సంవత్సరం డీడీ భూతాల బంగ్లా అంటూ ప్రేక్షకులను అలరించిన ఆయన ఈ యేడు కూడా అదే సిరీస్‌లో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయ్యాడు.తమిళ నాట వరుస విజయవంతమైన చిత్రాలతో దూసుకుపోతున్న హీరో సంతానం గత సంవత్సరం డీడీ భూతాల బంగ్లా అంటూ ప్రేక్షకులను అలరించిన ఆయన ఈ యేడు కూడా అదే సిరీస్‌లో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయ్యాడు. డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవల్ అంటూ తెరకెక్కిన ఈ చిత్రం ఈ వారం మే 16న తమిళ, తెలుగు భాషల్లో విడుదలకు ముస్తాబయింది. ఈ మేరకు తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేయగా మంచి ఆదరణను పొందుతుంది.అయితే ఈ సారి గత రెండు చిత్రాలను మించి ఫన్, హర్రర్ ఉండనున్నట్లు తాజా ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. గీతిక కథానాయికగా నటించగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ , సెల్వ రాఘవన్ మొట్ట రాజేంద్రన్ , రెడ్ కింగ్ స్లే కీలక పాత్రల్లో నటించారు. ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహించాడు. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. సినిమాలకు రివ్యూలు ఇచ్చే హీరోను ఓ దయ్యం పగబట్టి డైరెక్ట్ ఓ సినిమాలోకి ప్రవేశబెట్టి రివ్యూ ఇవ్వాలని ఆదేశించడం, ఐలాండ్‌లో హీరో పడే ఇబ్బందులు చుట్టూ సినిమా సాగనుంది. ఈ సిరీస్‌లో గతంలో వచ్చిన రెండు చిత్రాలు తెలుగు నాట కూడా మంచి రెస్పాన్స్‌ను తెచ్చుకోగా ఓటీటీలో సైతం చిన్న పిల్లలు తెగ ఎంజాయ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవల్ సినిమాపై రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి

# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష






కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.

# జయం రవి,కెనిషాల మధ్య పెరిగిన బంధం

హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది అంటూ నెటిజన్ల కామెంట్లు పెడుతున్నారు.



# భరిస్తున్నందుకు థ్యాంక్స్



నటుడు బ్రహ్మాజీ టైమింగ్ సెన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఆన్‌స్క్రీన్‌లోనే కాదు ఆఫ్‌స్క్రీన్‌లోను తెగ నవ్విస్తుంటాడు. ఈ మధ్య సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుతున్నాడు. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌కి సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు కూడా షేర్ చేస్తున్నాడు. అయితే బ్రహ్మాజీ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా తన ఫ్యామిలీకి తప్పక కొంత సమయం కేటాయిస్తుంటాడు. తన భార్యతో ప్రపంచ దేశాలు తిరగడం తనకు ఇష్టమని బ్రహ్మాజీ చెబుతుంటాడు. తాను సంపాదించిన డబ్బు అంతా కూడబెట్టడం గానీ, ఇన్వెస్ట్ చేయడం వంటిది చేయను. వాటితో ప్రపంచదేశాలు చుట్టి వస్తానని ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. బ్రహ్మాజీది ప్రేమ పెళ్లి. వారిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ ప్రేమ కథ గురించి కూడా బ్రహ్మాజీ ఇది వరకు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. అయితే తన భార్యతో కలిసి అన్ని దేశాలు తిరిగి రావడమే తనకు ఇష్టమని బ్రహ్మాజీ అంటుంటాడు. బ్రహ్మాజీ వెడ్డింగ్ డే కావడంతో తన భార్యకు వెడ్డింగ్ యానివర్సరీ అంటూ స్పెషల్‌గా విషెస్ అందించాడు. పెరుగన్నంలోకి ఆవకాయ్ లా.. పాలకు డెవిడోఫ్ కాఫీలా.. వోడ్కాకి జింజిర్ ఆలేలా.. నా జీవితానికి నవ్వుల్లా.. నన్ను భరిస్తున్నందుకు థాంక్స్.. హ్యాపీ యానివర్సరీ సస్పతి అంటూ బ్రహ్మాజీ పోస్ట్ పెట్టాడు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది. బ్రహ్మాజీ సరదా మనిషే కాదు సీరియస్ కూడా. కొన్ని సార్లు ఆయన చేస ట్వీట్స్ వివాదాలకి కూడా దారి తీస్తుంటాయి. రీసెంట్‌గా బౌన్సర్ల వ్యవస్థ మీద స్పందించిన బ్రహ్మాజీ తనదైన శైలిలో చురకలు అంటించాడు. అయితే గతంలో మాదిరిగా బ్రహ్మాజీ పెద్దగా సినిమాలు చేయడం లేదు. పుష్ప2 లో తనదైన నటనతో అలరించాడు. ఇక బ్రహ్మాజీ తనయుడు సంజయ్ కూడా ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇవ్వగా, ఆయన చిన్నా చితకా ప్రాజెక్టులతో ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉన్నాడు.

# అమెజాన్ ప్రైమ్‌లోనూ యాడ్స్




ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు షాక్ ఇవ్వబోతోంది. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది. యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది.

# బిస్లరీ వాటర్‌తో స్నానం చేసిన నటి శ్రీవిద్య





ఎవరి సమయంలో వారు బెట్టుగా ఉంటారు. నిర్మాతలను ఓ ఆటాడుకుంటారు. అలాంటి ఘటనే శ్రీవిద్య విషయంలోనూ జరిగిందట.కొంత మంది హీరోయిన్‌లు చాలా డిమాండింగ్‌గా ఉంటారు. నిర్మాతలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఇందులో భాగంగా తాజాగా ఓ హీరోయిన్ సంబంధించిన వార్త ఒకటి వైరల్ అవుతుంది. ఆమె స్నానానికి కూడా బిస్లరీ వాటర్ కావాలని డిమాండ్ చేసిందట. నటి శ్రీవిద్య.. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన ఆమె తన యాక్టింగ్ తో సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 800కి పైగా సినిమాల్లో నటించిన ఆమె, నటనతో పాటు- పాటలు పాడడంలోనూ, డబ్బింగ్‌లోనూ తన ప్రతిభను చాటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా.. అటు-పై సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అమ్మ, అక్క, చెల్లి, అత్త వంటి క్యారెక్టర్లతో అలరించారు. ఆమె పండించే భావోద్వేగాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయేవారు. అయితే ఓ తెలుగు సినిమా షూటింగ్ సమయంలో రాజమహేంద్రవరం వద్ద గోదావరి నీటితో స్నానం చేయాలంటే గ్లామర్ దెబ్బతింటు-ందని, తనకు కచ్చితంగా బిస్లరీ నీరు తెప్పించాలని పంతం పట్టిందట. అప్పట్లో లీటర్ బాటిల్ రూ.6. దీంతో తప్పేది లేక రెండు బకెట్ల బిస్లరీ నీటిని తెప్పిస్తే అప్పుడు ఆమె స్నానం చేశారట.